క్లుప్తంగా

పలువురికి డాక్టరేట్

రామన్నపేట: హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మంగళవారం స్నాతకోత్సవం నిర్వహించారు. రామన్నపేటకు చెందిన నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ నకిరేకంటి నాగరాజు, కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మాజీ చైర్మన్ వీరమల్ల రాంనర్సింహ, వెల్లంకి గ్రామానికి చెందిన వనం శ్వేత, నకిరేకంటి అశోక్, ప్రకాష్‌లు వివిధ అంశాలపై సిద్ధాంత వ్యాసం సమర్పించినందుకుగాను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ్, వీసీ కుమార్ మొగులం చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు.

ఆత్మకూర్ (ఎం) మండల వాసులకు..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన మజ్జిగ లక్ష్మణ్, జెట్ట రవీందర్ పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. మజ్జిగ లక్ష్మణ్ ప్రభుత్వ పాలనాపై శాస్త్రం, జెట్ట రవీందర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు.

రాజాపేట గురుకుల అధ్యాపకుడికి..

రాజాపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల అధ్యాపకుడు బామండ్ల రాజు డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ×నీలా జంగయ్య కవిత్వం– సమగ్ర పరిశీలన్ల అనే అంశంపై వెలుదండ నిత్యానందరావు పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసిన సందర్భంగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు.

ఘనంగా కొకుంట్ల శివారెడ్డి శత జన్మదినోత్సవం



శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

భువనగిరి : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి తాత యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామానికి చెందిన కొకుంట్ల శివారెడ్డి శత జన్మదినోత్సవాన్ని మంగళవారం మండలంలోని వీరవెల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్, మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, ఉపాధ్యక్షుడు నరోత్తమరెడ్డి,కుటుంబ సభ్యులు పృథ్వీరాణి, రామకృష్ణారెడ్డి, తేజారాణి, సుదర్శన్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, కీర్తి, నవీన్‌రెడ్డి, దీప పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం

ఆత్మకూరు(ఎం): ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై ఈ నెల 22, 23, 24తేదీల్లో నిరసనలు, 28,29, 30తేదీల్లో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట సీపీఎం జిల్లా నాయకులు మాటూరి బాలరాజు, భిక్షం, పాపయ్య, నోముల నర్సిరెడ్డి, రాచమల్ల సత్తయ్య పాల్గొన్నారు.

నిలిచిన రాకపోకలు



జూలూరు - రుద్రవెల్లి మధ్య లోలెవల్ బ్రిడ్జి వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జూలూరు, రుద్రవెల్లి గ్రామాల మధ్యన గల లోలెవల్ బ్రిడ్జి పైనుంచి మంగళవారం మూసీ వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఈ మార్గం గుండా వాహనాలు, ప్రజలు వెళ్లకుండా పోలీసులు బారి కేడ్లు ఏర్పాటుచేసి రాకపోకలను నిలిపివేశారు. దీంతో పోచంపల్లి నుంచి బీబీనగర్‌కు రాకపోకలు నిలిచి పోయాయి. మండల ప్రజలు భువనగిరికి వెళ్లడానికి పెద్ద రావులపల్లి మీదుగా వెళ్లాల్సి వచ్చింది. మూసీ ఉధృతి వల్ల ఈ పది రోజుల వ్యవధిలో పోచంపల్లి, బీబీనగర్ మార్గంలో రాకపోకలు బంద్ కావడంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఆత్మకూరు(ఎం): మండల పరిధిలో బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. రాయిగిరి– మోత్కూరు రోడ్డు మండల పరిధిలో ఆత్మకూరు(ఎం) నుంచి కప్రాయపల్లి వరకు ఏర్పడిన గుంతల్లో వర్షం నీరు నిలిచింది.

పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరురూరల్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ అన్నారు. మంగళవారం ఆలేరు మండలం కొలనుపాక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సెప్టెంబర్ 1న నిర్వహించనున్న పెన్షన్ విద్రోహ దినానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, శ్రీధర్, సత్యవతి, లక్ష్మణ్, రవీందర్, నాగేశ్వరరావు, సుకన్య పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ఆలేరురూరల్ : ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణ చేస్తున్న మూడు టాక్టర్లను పట్టుకున్నట్లు సీఐ యాలాద్రి తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. కొలనుపాక గ్రామ శివా రులో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని ట్రాక్టర్లను సీజ్ చేసి, యాజమానులు మేడిపల్లి సురేష్, భైరి క్రాంతి, బి.నవీనలపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు త్వరగా పూర్తిచేయాలి

● కలెక్టర్ హనుమంతరావు



గుండాల : లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు



వలిగొండ : ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న కలెక్టర్ హనుమంతరావు

గుండాల : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం గుండాల మండలంలోని నూనెగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. బిల్లులు ఖాతాల్లో జమ అవుతున్నాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎన్ని ఇల్లు మంజూరయ్యాయి. ఎన్ని ప్రారంభించారు. ఏయే దశల్లో ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగుడు గన్న నర్సిరెడ్డి తనకు ఇందిరమ్మ ఇంట్లు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరగా రెండో విడతలో ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలో గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీడీఓ దేవేందర్‌రావు, ఎంపీఓ సలీమ్, హౌసింగ్ ఏఈ కావ్యశ్రీ, పంచాయతీ కార్యదర్శులు ప్రియాంక, మునావర్, జిల్లా సమాఖ్య మహిళా అధ్యక్షురాలు రేణుక పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం ఆందోళన చెందొద్దు

వలిగొండ : రైతులు యూరియా కోసం ఆందోళన చెందొద్ద కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాకు 17 వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని తెలిపారు. ఇంకా వెయ్యి టన్నుల యూరియా సరఫరా అవుతుందన్నారు. దుకాణ యజమానులు రైతులకు అవసరం ఉన్న ఎరువులు ఇవ్వాలని, వేరే వస్తువులు అంటకట్టొద్దన్నారు. ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని, ఎక్కువ ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట తహసీల్దార్ దశరథ, మండల వ్యవసాయ అధికార అంజనీదేవి పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించాలి

భువనగిరి : ఎస్‌జీఎఫ్ క్రీడల్లో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించాలి ఎంఈవో నాగవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎంఈఓ కా ర్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు ఎస్‌జీఎఫ్ క్రీడలు నిర్వహించాలన్నారు. సమావేశంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ దశరథరెడ్డి, వెంకటరమణ, రఘువీర్‌సింగ్, రవీందర్ రావు, బాలాజీ, జ్ఞానేశ్వరీ పాల్గొన్నారు.

రాజాపేట : ఈ నెల 29నుంచి మండలస్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ చందా రమేష్ అన్నారు. క్రీడల నిర్వహణపై మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఉపాధ్యాయులు నాతి కృష్ణమూర్తి, సంపత్, వరలక్ష్మి, ప్రభ, వెంకటేశ్వర్లు, ఆశా బేగం, శిరీష, శృతి పాల్గొన్నారు.

రామన్నపేట : స్కూల్‌గేమ్ ఫెడరేషన్ మండలశాఖ ఆధ్వర్యంలో ఈనెల 23, 25 తేదీల్లో మండల స్థాయి క్రీడీ పోటీలను నిర్వహించనున్నట్లు ఎంఈఓ గవ్వా జ్యోతి తెలిపారు. మంగళవారం క్రీడా పోటీల సన్నాహక సమావేశం నిర్వహించారు. అండర్ 14, 17 విభాగంలో బాలబాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



జ్యోతి ప్రజ్వలన చేసి కేవీఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభిస్తున్న హనుమంతరావు

భువనగిరి : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో 54వ కేవీఎస్ నేషనల్ యోగా స్పోర్ట్స్ మీట్–2025 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. యోగాతో విద్యార్థుల్లో ఏకాగ్రత పెరగడంతో పాటు శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి మాట్లాడారు. నేషనల్ స్పోర్ట్స్ మీట్ పాఠశాలల్లో ఈ నెల 23వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదం



భూదాన్‌పోచంపల్లి : మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు స్కైలాబ్‌బాబు

మోత్కూరు : బీజేపీ మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మోత్కూరులో జరుగుతున్న ఆ పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల్లో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ పేద ప్రజలపై అధిక పన్నుల భారం మోపుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మద్దెపురం రాజు, రాచకొండ రాములమ్మ, మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, ఆత్మకూరు మండల కార్యదర్శి వేముల భిక్షం, బుర్రు అనిల్‌కుమార్, పైళ్ల యాదిరెడ్డి, పైళ్ల రాంరెడ్డి, కురుమేటి యాదయ్య, నర్సింహ, దడిపల్లి ప్రభాకర్, మెతుకు అంజయ్య, భిక్షం పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

భూదాన్‌పోచంపల్లి : రాజ్యాంగ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తప్పట్ల స్కైలాబ్‌బాబు అన్నారు. పట్టణ కేంద్రంలోని జీబీఆర్ గార్డెన్స్‌లో జరుగుతున్న సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు మంగళవారం ముగిశాయి. ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 11ఏళ్ల మోదీ పాలనలో రాజ్యాంగం కల్పించిన ప్రజాసామ్య, సామ్యవాద, లౌకిక, స్వేచ్ఛను తొలగించి తమ మనువాద ఎజెండాను అమలు చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షలు, ధర్నాలు చేస్తామన్నారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, పగిళ్ల లింగారెడ్డి, కోట రాంచంద్రారెడ్డి, గాడి శ్రీనివాస్, దుబ్బాక జగన్, మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడురు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, సయ్యద్ ఉమర్, యాదగిరి, కృష్ణారెడ్డి, జంగయ్య, భిక్షపతి, అశోక్, లక్ష్మయ్య, కృష్ణ, పుష్పలత, రాంరెడ్డి, జంగారెడ్డి, కృష్ణారెడ్డి, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలి



అడ్డగూడూరు - గోవిందాపురం లో లెవల్ బ్రిడ్జిపై నిరసన తెలుపుతున్న నాయకులు

అడ్డగూడూరు : అడ్డగూడూరు – గోవిందాపురం మధ్య గల లో లెవల్ బ్రిడ్జి వద్ద హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మంగళవారం అడ్డగూడూరు – గోవిందాపురం మధ్య గల లో లెవల్ బ్రిడ్జిని పలువురు సీపీఎం నాయకులతో కలిసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మదేపురం రాజు, మోత్కూరు మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు , రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, మండల కమిటి సభ్యులు మాధను థామస్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ఆత్మకూరు(ఎం): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ పట్టణ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పట్టణ శాఖ కార్యదర్శిగా మజ్జిగ నర్సయ్య, సహాయ కార్యదర్శిగా ఇంజమూరి నర్సింహతో పాటు 11 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. యాస బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన మహాసభలో సీపీఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, నయీం, బొబ్బల లాల్ రెడ్డి, సుల్తాన్ పురుషోత్తం, పంజాల వెంకటేష్, సుల్తాన్ శ్రీను, శివలింగం పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

సంస్థాన్ నారాయణపురం : మండలం కేంద్రంలో ఈ నెల 22న రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాచకొండ ఎత్తిపోతల పథక సాధన సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ చేపట్టిన ప్రచార జాతను మంగళవారం మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, దోనూరి నర్సిరెడ్డి, జీ.శ్రీనివాసాచారి, గంగదేవి సైదులు, ఎండీ పాషా, తుమ్మల నర్సిరెడ్డి, దొంతగోని పెద్దులు, నర్సింహ, రాములు, జంగయ్య, వెంకటేశం, అంజయ్య, యాదయ్య పాల్గొన్నారు.

ముగిసిన వేడుకలు

భువనగిరి : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో గల రమణేశ్వరంలో శ్రావణ మాసం సందర్భంగా నిర్వహిస్తున్న శత రుద్ర శివలింగాల ప్రతిష్ఠాపన వేడుకలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా సిద్ధగురు రమణానంద మహర్షి ఆధ్వర్యంలో శత రుద్ర శివలింగాలకు ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

చౌటుప్పల్ రూరల్: ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీ సబ్సిడీ యూరియాను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఓ ముత్యాల నాగరాజు అన్నారు. మంగళవారం చౌ మండలంలోని పలు ఆగ్రో కంపెనీలలో జాయింట్ యాక్షన్ కమిటీ బృందం ఆధ్వర్యంలో పలు అగ్రి కంపెనీలలో తనిఖీలు చేశారు. తనిఖీల్లో చౌటుప్పల్ ఎస్సై బి.అజయ్‌భార్గవ్, వ్యవసాయ శాఖ టెక్నికల్ అధికారి రాజేష్ చైతన్య, పరిశ్రమ విభాగం సీనియర్ అసిస్టెంట్ చంద్రకాంత్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

బొమ్మలరామారం: కుమ్మరి సంఘం మండల కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన బేతాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బేతాల బాల్‌రాజ్, ఉపాధ్యక్షుడిగా అన్నారం చంద్రశేఖర్, బేతాల జనార్దన్, కోశాధికారి బేతాల రాములు,గౌరవ సభ్యులు బోనం కూర మల్లేష్, బేతాల లక్ష్మణ్, నెల్లుట్ల రవీందర్, బేతాల పాండు, కుమార్, శివ కుమార్, రాములు, మల్లేష్, చంద్రమౌళి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఓరుగంటి గోపాల్, అంజనేయులు, బల్‌రామ్, మల్లేష్, తాడూరి లక్ష్మణ్, శంకర్ పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నకు నివాళి

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటిపాముల శివకృష్ణ, కిరణ్, శేఖర్, శ్రీశైలం, స్వామి, మహేష్, జన్నయ్య, నరేష్,పాలెం స్వామి , నాగేష్, మదూరి వెంకటేశ్వర్‌రావు, కర్రె సంతోష్, రాపోలు కుమార్, ఆవనగంటి శ్రీశైలం, లింగస్వామి, భిక్షం, గుర్రం వెంకన్న, వనం ఉపేందర్, పున్న వెంకటేశం పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చన పూజలు



భూదాన్‌పోచంపల్లి : సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన, వ్రత పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భారత ఆంజనేయులు, యాదగిరి, యాదగిరి, కృష్ణ, నాగే శ్, యతీనందం, వనం కృష్ణ, వెంకటేశ్, పాండు, చంద్రమౌళి, నక్క రామచంద్రం, బడుగు బాలమణి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



భువనగిరిటౌన్ : కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ హనుమంతరావు



మోత్కూరులో కేక్ కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు



భూదాన్‌పోచంపల్లి : జెండా ఆవిష్కరణ చేస్తున్న ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పలువురు ఫొటోగ్రాఫర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఆగేశ్వర్‌రావు, వెంకటనారాయణ, బండారు శ్రీనివాస్‌రావు, రమేష్ పాల్గొన్నారు.

మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో..

మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లు ఫణీందర్, అప్పల్‌రెడ్డి, సతీష్, అఫ్జల్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ నాయకులు షేక్ హమీద్ పాషా, ఇబ్రహీం, మత్యాస్,సిరిల్, షానూర్ బాబా, రషీద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్‌లో మంగళవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. పలువురు ఫొటోగ్రాఫర్లను కలెక్టర్ హనుమంత రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కరరావు, డీపీఆర్ఓ అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు చీమల గుండు శ్రీను, నాయకులు చేపూరి అనిల్, గొడిశాల రమేష్, జిక్కి, కోమటి జనార్దన్, మందుల సురేష్, సాజిత్, ఎడ్ల ప్రవీణ్, అస్లాం, గుండు మహేష్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు మేడబోయిన ఉపేందర్ కార్యదర్శి నామిని అశోక్ బాబు, గౌరవాధ్యక్షుడు రుద్ర గణేష్, బాషమల్ల సంతోష్‌కుమార్, జినుకల స్వామి, నాగటి యాదయ్య, మొగిలి రమేష్, నకిరేకంటి మహేష్, నాగటి రవి, చిన్నగోని సైదులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సీనియర్ ఫొటోగ్రాఫర్లు రచ్చ గణేశ్, దోర్నాల కరుణాకర్, చెరిపల్లి లక్ష్మణ్‌లకు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు దోర్నాల గణేశ్, మాజీ అధ్యక్షుడు గుద్దేటి పాండు, సీత శ్రవన్, మక్తాల కృష్ణ, మాచర్ల కృషానందం, రవ్వ నవీన్, సభ్యులు గోదాసు శేఖర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు యాస సుభాష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎలగందుల మహేష్, సలహాదారులు గజరాజు కాశీనాథ్, రమేష్, ఉగ్గె నరేష్, రంగ పరుశరాములు, వంగరి మహారుషి, సాంబ పాల్గొన్నారు.

ఆలేరు : ఆలేరు పట్టణంలో ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తునికి దశరథ, రాయపురం నర్సింహులు, కోల నరేష్‌కుమార్,సీసా రాజేష్, ఇప్పకాయల ప్రభాకర్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. పీహెచ్‌సీ, అంగన్‌వాడీ కేంద్రాల్లో వృద్ధులకు, గర్భిణులకు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాలకూర్ల యాదయ్య(సూర్య), జిల్లా కార్యదర్శి ఎస్కే పాషా, లింగస్వామి, కొండ శ్రీకాంత్, చిలువేరు శంకర్, సాయిబాబా, ప్రదీప్, గంగపురం సాయి, శ్రావణ్, సాయి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో మంగళవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఫొటోగ్రాఫర్ల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కాటమరాజు, మండల అధ్యక్షుడు తొర్పునూరి సాయిలు, స్వామి, రాఘవేంద్ర, గణేష్, రామచంద్రారెడ్డి, మధు, కృష్ణ, బలరామ్, ఎస్.మహేష్, రవి, వి.మహేష్, వాసుదేవ్, రాజేష్, పి.మహేష్, నాని, నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంలో మంగళవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాపర్లు నర్సింహ రెడ్డి, శ్రీకాంత్, బాలకృష్ణ, శ్రీనివాస్, సురేష్, మనోహర్, నవీన్, కృష్ణ, లింగస్వామి, రాజేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియా వాడకంపై అవగాహన



మోటకొండూర్ : నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ శాంతి నిర్మల

మోటకొండూర్ : మండలంలోని మాటూర్ గ్రామంలో మంగళవారం నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ శాంతి నిర్మల పాల్గొని మాట్లాడుతూ సాగులో సస్య రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఏఓ రమాదేవి, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : నానో యూరియాపై అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయాధికారి దుర్గేశ్వరి అన్నారు. మండల కేంద్రంతో పాటు మర్యాల, నాగినేనిపల్లి గ్రామాల్లో మంగళవారం నానో యూరియాపై అవగాహన కల్పించారు. అనంతరం పలువురు రైతుల వ్యవసాయ క్షేత్రాల వద్ద వరి పంటలపై నానో యూరియా, డీఏపీలను పిచికారి చేయించారు. కార్యక్రమంలో ఏఈవోలు వెంకటేష్, మౌనిక రెడ్డి, రాజశేఖర్, రైతులు సుదర్శన్ రెడ్డి, ఈదుల కంటి రాజిరెడ్డి, చంద్రయ్య, రంగారెడ్డి, కొప్పుల రవి, రేకల కుమార్, నర్సింహ్మ, రామిడి మల్లారెడ్డి, గుర్లా ఎల్లా రెడ్డి, కృష్ణ, సత్తిరెడ్డి, ముత్యం రెడ్డి, బాల్ రెడ్డి, సుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని ధర్మారం, పల్లెపహాడ్, దత్తాయపల్లి గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధ్వర్యంలో మంగళవారం నానో యూరియాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ శ్రీఉమా మాట్లాడుతూ నానో యూరియా వాడకంతో రైతులకు ఖర్చులు తగ్గి దిగుబడి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రాకేష్, దివ్య జెస్సీ, తిరుమలరావు, పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, శ్రీనిహాస్ రెడ్డి, భగవంతు, ఇస్తారి, స్వామి, శేఖర్, శోభ, కిషన్, రాజిరెడ్డి, కరుణకర్, మోతీరాం తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియాతో ప్రయోజనాలు అధికం

ఆలేరురూరల్ : నానో యూరియా వాడకంతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఏఓ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆలేరు మండలం కొలనుపాక రైతు వేదికలో నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్రవ రూపంలో ఉండే నానో యూరియాతో సమానమైన నత్రజని ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శివకుమార్, రైతులు రమేష్, మల్లేశం, మాధవరెడ్డి, బాల్‌నర్సయ్య, పాపయ్య, అంజయ్య, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్‌లో అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 98494 74693, 9848290705 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

గుండాల : ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఎస్ఐ తేజమ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. ఆయన వెంట పోలీసులు సత్యానారాయణరెడ్డి, సంజీవరెడ్డి, వెంకన్న, యశ్వంతరావు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాల్లో జాగ్రత్తలు పాటించాలి

చౌటుప్పల్ : గణపతి ఉత్సవాల్లో జాగ్రత్తలు పాటించాలని ట్రాన్స్‌కో ఏఈ రాజుల సతీష్ అన్నారు. వినాయక విగ్రహాలను మండపాలకు తీసుకెళ్లే సమయంలో విద్యుత్ తీగలు తగలకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్ వైర్లు తగిలే ప్రమాదం ఉంటే స్థానికంగా ఉన్న విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. విద్యుత్ విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా 8712472017ను సంప్రదించాలని కోరారు.

తాటిపాముల శివకృష్ణకు సన్మానం

రామన్నపేట : బీజేపీ జిల్లా కార్యదర్శిగా మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన తాటిపాముల శివకృష్ణను నియమిస్తూ మంగళవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. జిల్లా కార్యదర్శిగా ఎంపికైన తాటిపాముల శివకృష్ణను మండల అధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి తదితరులు సన్మానించారు.

సోమనర్సయ్యకు..

గుండాల : బీజేపీ జిల్లా కోశాధికారిగా నియామకమైన మండలానికి చెందిన గుజ్జ సోమనర్సయ్యను మంగళవారం పలువురు బీజేపీ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, రమేష్, కాశినాథ్, సాయితేజ, నల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

ఆత్మకూరు(ఎం): సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో హెల్త్ క్యాంప్‌లను నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన వెంట మల్లయ్య, బండ బీరయ్య, శ్రీరామోజు మల్లాచారి, శ్రీను, వెంకట్‌రెడ్డి, మారుపాక యాదయ్య, సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

బాధితులకు పరామర్శ

ఆలేరురూరల్ : మండలంలోని శారాజీపేట గ్రామానికి చెందిన దూడల కుమార్ ఇటీవల మృతి చెందాడు. వారి కుటుంబాన్ని మంగళవారం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రచ్చ రామ్‌నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ కంతి మహేందర్, బండ మహేందర్, రామనర్సయ్య, శ్రీను, రవి, బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బొంగు రాములుకు నివాళి

గుండాల : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బొంగు రాములు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. ఆమె వెంట మాజీ ఎంపీటీసీ బొంగు శ్రీశైలం తదితరులు ఉన్నారు .

పాఠశాల పరిశీలన

రాజాపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను మంగళవారం యూత్ కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, నియోజకవర్గ అధ్యక్షుడు మంగ కిరణ్, మండల అధ్యక్షుడు మహేష్, రవీందర్ నాయక్ పాల్గొన్నారు.

దుంపల రాంరెడ్డికి నివాళి

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని కాచారం గ్రామానికి చెందిన దుంపల రాంరెడ్డి మృతిచెందాడు. మంగళవారం ఆయన మృతదేహాన్ని పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలోసీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ , మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ, అనురాధ, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చలమల కృష్ణా రెడ్డిని విమర్శిస్తే సహించం

సంస్థాన్ నారాయణపురం: చలమల కృష్ణా రెడ్డిని విమర్శిస్తే సహించమని ఆయన అభిమానులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చలమలను విమర్శిస్తే ప్రజలు సరిదైన గుణపాఠం చెబుతారన్నారు. సమావేశంలో నాయకులు రాసమల్ల యాదయ్య, చిలువేరు నర్సింహ్మ, మినుగు గోపాల్, నర్సింహ, చిలువేరు జున్ను, సత్యనారాయణ, మల్లేష నర్సింహ్మ, రాములు, సంజీవరెడ్డి, శ్రీను, మల్లికార్జున్‌రెడ్డి, నరేష్, హరికుమార్, లచ్చయ్య, యాదయ్య, వీరస్వామి తదితరులు ఉన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని హుస్నాబాద్, ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయా కాలనీలో సీపీఎం పట్టణ కమిటీ నాయకులు సందర్శించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను గుర్తించారు. కార్యక్రమంలో నాయకులు కల్లూరు నాగమణి, అప్పల రాములు, జక్కిని రాములు, గంగారం సుదర్శన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.